ఆలయ నిర్మాణ పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్: బీరప్పగడ్డ ప్రాంతంలో బీరప్ప ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న కురుమ సంఘం భవన నిర్మాణానికి తనవంతు కృషిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆలయ నిర్మాణ పనులును స్థానికనేతలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, కురుమసంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధి పంచవటీ కాలనీలో హంస హోమియోపతి క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా మణి రాంనాయక్ మాట్లాడుతూ.. కాలనీలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలు కాలనీవాసులకు ఎంతగానో మేలు చేస్తాయన్నారు. ఉచిత వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం మందులను పంపిణీ చేశారు.

గ్రంథాలయానికి సహకారం

మల్లాపూర్: నాచారం ఎర్రకుంట గ్రంథాలయం అభివృద్ధికి బొజ్జ యాదగిరి రూ. 11 వేలు ఆర్థికసాయం అందించారు. ఆదివారం గ్రంథాలయ కమిటీ సభ్యుల సమక్షంలో మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతికి అందజేశారు. నాయకులు చిలుక శంకర కొప్పు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, జంగం పరిశి, యాదగిరి, నాగరాజు, కిష్టయ్య, భిక్షపతి, అశోక్ బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

మల్కాజిగిరి: చికిత్స పొందుతున్న ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదవ్‌నగర్ పాత పోస్టాఫీస్ బిల్డింగ్ వద్ద గత కొద్దిరోజులుగా (60) బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుండేది. శనివారం సాయంత్రం బొల్లంపల్లి కాంపెక్స్ నుంచి కారు (ఏపీ29సీసీ3839)లో వచ్చిన మహిళ ఆమెను ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అదేరోజున మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చైన్ స్నాచింగ్

కుషాయిగూడ: వాకింగ్ చేస్తున్న ఓ వృద్ధురాలి మెడలో గొలుసు ఎత్తుకెళ్లిన ఘటన ఆదివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్‌రావునగర్‌కు చెందిన వాణి అనే వృద్ధురాలు సాయంత్రం అణుపురం ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో నడుచుకుంటూ.. వెళ్తుండగా వెనుక నుంచి బైక్ వచ్చిన దుండగులు ఆమె మెడలోని 3.5 తులాల బంగారు గొలుసును అపహరించుకుపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గంజాయి స్వాధీనం.. వ్యక్తి రిమాండ్

కుషాయిగూడ: గంజాయితో ఉన్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుషాయిగూడ మార్కెట్ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు సదరు వ్యక్తిని విచారించడంతో అసలు విషయం బయటపడింది. అతడి వద్ద 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఒడిశాకు చెందిన 34 ఏళ్ల యువకుడు దీబదట్ట కర్ణగా గుర్తించి కేసు నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచిన అనంతరం రిమాండ్‌కు తరలించామన్నారు.

మహిళ అదృశ్యం

కుషాయిగూడ: ఓ మహిళ అదృశ్యమైన ఘటన ఆదివారం కుషాయిగూడ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రకళదీక్(61) సైనిక్‌పురి మానిక్‌సాయి ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటుంది. నేరెడ్‌మెట్ వాయుపురి వినోభానగర్‌లో ఉంటున్న తల్లి ఇంటికి వెళ్తున్నానని సోదరి గీతకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. రాత్రయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లి ఫోన్ చేసి అక్క ఇంకా రాలేదని ఆరా తీసింది. అసలు చంద్రకళ తమ ఇంటికే రాలేదని చెప్పడంతో తెలిసిన చోట్ల ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెకు మతిస్థిమితం సరిగ్గాలేదని కుటుంబసభ్యులు చెబుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుంతలు.. చింతలు !

● అధ్వానంగా ప్రధాన రహదారులు ● అడుగడుగునా గుంతలతో తరుచూ ప్రమాదాలు


లక్ష్మీనగర్ కాలనీలో ప్రధాన రహదారి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని రహదారులు అధ్వానంగా మారాయి. అడుగడునా గుంతలు ఉండటంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొన్నిచోట్ల రోడ్డు ఎగుడు దిగుడుగా ఉండటంతో వేగంగా వచ్చే వాహనదారులు అదుపు తప్పి కిందపడి ప్రమాదాల పాలవుతున్నారు.

కంకర తేలిన రోడ్లు..

కంకర తేలిన రోడ్లు, గుంతలు పడిన చోట తరుచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రోడ్లపై దుస్థితిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

6 ఏళ్లుగా రోడ్డు వేయని వైనం..

గడిచిన 6 ఏళ్లుగా గత పాలకవర్గం, అధికారులు ప్రధాన రహదారుల గురించి పట్టించుకోవడం లేదు. ఎక్కడ అత్యవసర పనులు ఉన్నాయో.. అక్కడ నిధులు కేటాయించకుండా అన్ని డివిజన్లకు సమానంగా నిధులు అంటూ పనులు చేపట్టారనే విమర్శలు ఎదురౌతున్నాయి. దీంతో అవసరమైన ప్రధాన రహదారులు గాలికి వదిలేసి, గతంలో పాలకవర్గం అన్ని డివిజన్లలోని విన్నర్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టారు. ప్రధాన రహదారులకు ప్యాచ్‌వర్క్స్‌తో సరిపెట్టారు. అవి కూడా పగిలిపోయి గుంతలు పడుతున్నాయి.

జనాభాకు అనుగుణంగా లేని రోడ్లు..

బోడుప్పల్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్లు విస్తరించలేదు. గడిచిన ఐదేళ్ల నుంచి వాహనాల సంఖ్య పెరిగింది. పెరిగిన వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్లు విస్తరించలేదు. దీంతో ఉప్పల్ నుంచి నారాపల్లి వరకు చేపడుతున్న స్కైవే పనుల ట్రాఫిక్ బోడుప్పల్ వైపునకు వెళ్తుంది. రోడ్లపై రాత్రిపూట వేగంగా వచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారు.

నిధులు మంజూరు చేయరూ !


గుంతలమయమైన రోడ్లు

రామంతాపూర్ : డివిజన్ పరిధిలోని దాదాపు ప్రతి బస్తీలు, కాలనీల్లో జీహెచ్ఎంసీ నిధులు మంజూరు చేసి గత కొంతకాలంగా సీసీరోడ్ల నిర్మాణాలు పనులు చేపడుతున్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన రహదారి ఏడీఆర్ఎం ఆసుపత్రికి నుంచి ఓల్డ్ రామంతాపూర్ వరకు, అదే విధంగా ప్రధాన రహదారి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా నెహ్రూనగర్ మార్కెట్‌రోడ్డు నుంచి సత్యదేవుని ఆలయం వరకు ఎంతోకాలంగా రోడ్డు నిర్మాణం పెండింగ్‌లో ఉంది. దీంతో ఈ రోడ్లన్నీ ఛిద్రమైపోయి గుంతలమయంగా మారి, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. డివిజన్ పరిధిలోని అన్ని రోడ్లను నిర్మిస్తున్నారే తప్పా.. ఈ రెండు రోడ్లను నిర్మించకపోవడాన్ని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టకుంటే జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

ప్రమాదాలు జరగకుండా చూడాలి..

రోడ్డు పనులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలి. ప్రధాన రహదారులన్నీ గుంతలమయంగా ఉన్నాయి. గతంలో అవసరం లేని చోట నిధులు కేటాయించి పనులు చేపట్టారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా రోడ్లువేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్రమ పార్కింగ్‌లతో కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.

– ప్రహ్లాద్‌కుమార్, బోడుప్పల్

త్వరలో పనులు చేపడతాం..

ప్రధాన రహదారి పనులు త్వరలో చేపడతాం. హెచ్ఎండీఏ నిధులు కేటాయించి రోడ్డు విస్తరణ పనులతో పాటు రోడ్డు వేయనున్నారు. ఇటీవల సంబంధితశాఖ అధికారులు బోడుప్పల్‌లో పర్యటించి రోడ్ల వివరాలు సేకరించారు. త్వరలో టెండర్ ప్రక్రియను పూర్తిచేసి పనులను ప్రారంభించనున్నారు.

– చిరంజీవులు, డీఈ బోడుప్పల్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


బొటిక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

కాప్రా: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వ్యాపారంలో నమ్మకం, నాణ్యతతో వినియోగదారుల మన్ననలు పొంది నారీ శక్తిని చాటాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్‌లో ఏర్పాటు చేసిన డిజైనర్ బొటిక్ షాపును ఆయన ప్రారంభించారు. ఉద్యోగం చేయాలనుకోకుండా తాను ఉపాధి పొందుతూ.. మరో నలుగురికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ బొటిక్‌ను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని నిర్వాహకురాలు రజియాను అభినందించారు. నిర్వాహకులు షేక్ హుస్సేన్, స్థానిక నేతలు ఖాసీం, అబ్దుల్‌కలాం, మహ్మద్ అక్బర్, పింటూ సాహెబ్ తదితరులున్నారు.

చెట్టుకు ఉరేసుకుని..

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

అల్వాల్: గుర్తు తెలియని ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం రాత్రి వేపచెట్టుకు గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకుని ఉన్నాడని, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టగా మృతుడికి సంబంధించిన ఎలాంటి వివరాలు లభించలేదు. దీంతో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడు ఎరుపురంగు టీ-షర్ట్, నల్లరంగు షార్ట్ ధరించి ఉన్నాడని, మృతుడికి సంబంధించిన వివరాలు తెలిస్తే అల్వాల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ సంతోష్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బ్రహ్మయ్య, ఉపాధ్యాయులుగా రాము, ప్రధాన కార్యదర్శిగా నర్సింహారావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా కృష్ణ, కోశాధికారిగా మహేష్, శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా నవీన్, సలహాదారులుగా నాగభూషణం, వెంకటేష్‌లను ఎన్నుకున్నారు.

దివ్యాంగులకు సేవలందించడం స్ఫూర్తిదాయకం


వృత్తినైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అనురాధ

మల్లాపూర్: సాధన మానసిక దివ్యాంగుల సంస్థ ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం చేస్తున్న సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని డాక్టర్ రెడ్డీస్ ఫౌండర్ అండ్ ట్రెజరర్ అనురాధ అన్నారు. ఆదివారం మల్లాపూర్‌లో సాధన మానసిక దివ్యాంగుల సంస్థలో వృత్తినైపుణ్య శిక్షణాకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంస్థ ద్వారా చేస్తున్న సేవలు మరింత మంది దివ్యాంగులకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. గత 26ఏళ్లుగా సంస్థ ద్వారా సాధన చేస్తున్న సేవలు తాను చూస్తున్నానని, పిల్లల అభివృద్ధికి తానే ప్రత్యక్ష సాక్షినని పేర్కొన్నారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ కో- చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్, సాధన సంస్థ డైరెక్టర్ సాధన, సురేఖరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప సభకు తరలిన నాయకులు


గౌతంనగర్ నుంచి వికసిత్ భారత్ సంకల్పసభకు తరలివెళ్తున్న బీజేపీ నేతలు

గౌతంనగర్: ప్రధాని నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలన, మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు గౌతంనగర్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు భారీగా తరలివెళ్లారు. బీజేపీ నేతలు శ్రీనివాస్‌ముదిరాజ్, ధనరాజ్, మాశెట్టి అనిల్, ఈసం రాకేష్, బండారు రవి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలాలి: నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పసభకు బీజేపీ కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు తరలివెళ్లారు. ఆదివారం సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమానికి బీజేపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. వాసుదేవరావు, శివగౌడ్, చంద్రశేఖర్‌యాదవ్, లింగారావు, మధుసూదన్, ఫణీంద్ర, మోహన్‌రావు, రామకృష్ణ, వెంకటరమణ, నటరాజు, దాసు, శివ, శేఖర్, రాధాబాయి, శిరీష్, రేఖ, దేవిక, సుజాత తదితరులున్నారు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన


మినీ శిల్పారామంలో ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీలక్ష్మి శాంకరి శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్యహేళ ప్రదర్శన అలరించింది. అంబపరాకు, వినాయకకౌతం, జతిస్వరం, బొమ్మ బొమ్మ, హనుమతే నమో తదితర అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

ఆలయ పునర్నిర్మాణానికి సహకారం అందించాలి


ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అల్వాల్: ఓల్డ్ నేరెడ్‌మెట్‌లోని నల్ల పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని, ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఆలయ కమిటీ చైర్మన్ గుంటి లక్ష్మణ్, శివకుమార్, శంకర్, సాయి, యాదగిరి తదితరులున్నారు.

మల్కాజిగిరి: దేవాలయ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఓల్డ్ నేరెడ్‌మెట్‌లోని నల్లపోచమ్మ రేణుకా ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే తనవంతు సహకారం అందిస్తానన్నారని చెప్పారు. శివకుమార్, శంకర్, సాయి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


పెద్దలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

రామంతాపూర్ : సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అపోలో ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం బాల భారతి స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్థానిక సీనియర్ సిటిజన్ల నుంచి విశేష స్పందన లభించింది. అపోలో తదితర ఆస్పత్రుల నిపుణులైన వైద్యబృందంచే రోగులకు పలు సూచనలతో పాటు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సత్తిరాజు కపరితేశ్వరరావు మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్లకు ప్రతి 3 నెలలకోసారి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సంఘం నేతలు రంగారావు, గణేష్‌చారి, సత్యనారాయణ, డాక్టర్ సయ్యద్ రామాచారి, డాక్టర్ జలరోహిణి, నాగలక్ష్మి, నాగమణి, కమలాకర్ భారతీదేవి తదితరులున్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న కుర్ర శివకుమార్‌గౌడ్

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ వినాయకనగర్ కాలనీలో జరుగుతున్న సీసీరోడ్ల పనులను ఆదివారం మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. అధికారులు పర్యవేక్షిస్తూ.. పనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కాలనీ ప్రెసిడెంట్ అరుణ్‌రెడ్డి, కాలనీకార్యవర్గం, కాలనీ సీనియర్‌నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

చిన్నారులకు బోధించాలంటే సహనం ఉండాలి


జ్యోతి ప్రజ్వలనలో ప్రముఖ యాంకర్ సుమ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

కాప్రా: చిన్నారులకు బోధించాలంటే ఉపాధ్యాయులకు ఎంతో సహనం, ఓపిక ముఖ్యమని, స్కూల్ అంటే చిన్నారులకు మరో ఇల్లు లాంటిదని ప్రముఖ యాంకర్ సుమ అన్నారు. ఆదివారం ఏఎస్‌రావునగర్‌లో ఏర్పాటు చేసిన లిటిల్ మిలీనియం ప్రీ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ మరో ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్‌ను ప్రారంభించారు. చిన్నారులతో ఆటలు, పాడుపు కథలు, ఇంటరాక్టివ్ గేమ్స్ వంటి పలు కార్యక్రమాలతో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 900 బ్రాంచులున్నాయని, సౌందర్య, చైతన్య పేర్కొన్నారు. విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



బోడుప్పల్: మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ 16వ డివిజన్‌లో రూ.75లక్షలతో స్ట్రామ్ వాటర్ పనులు, 15వ డివిజన్‌లో రూ.16లక్షలతో సీసీరోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రారంభించిన పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, మేడ్చల్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు హేమలత దుర్గమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయ్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉప్పల్: హెచ్ఎంటీనగర్ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గణేష్ తెలిపారు. 11 కేవీ సైంటిస్టు కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామన్నారు. ఎన్‌జీఆర్ఐ 11 కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఉప్పల్ పరిధిలో...

ఉప్పల్ బ్యాంక్ కాలనీ 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నిఖిల్‌నర్సింగరావు తెలిపారు. ఆదర్శ్‌నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

మేడిపల్లి: 11కేవీ పెద్దమ్మగుడి ఫీడర్ పరిధిలో సమ్మర్ పీయంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ హరినాథ్ ఓ ప్రకటనలో తెలిపారు.

◆ 11కేవీ చెంగిచెర్ల ఫీడర్ పరిధిలో పీయంఐ వర్క్స్ కారణంగా 33/11 కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామన్నారు.

◆ 11కేవీ విష్ణుపురి ఫీడర్ పరిధిలో పీయంఐ వర్క్స్ కారణంగా 33/11 కేవీ పీర్జాదిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

◆ 11కేవీ సత్యనారాయణపురం ఫీడర్ పరిధిలో పీయంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 కేవి పీర్జాదిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఏఈ సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గీతానగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. - 11 కేవీ ఎస్ఎండీసీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

నేరెడ్‌మెట్ సబ్‌స్టేషన్ పరిధిలో...

11 కేవీ అంబేడ్కర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11 కేవీ దీన్‌దయాళ్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ లత తెలిపారు.

రామంతాపూర్ : విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పీఎస్ కాలనీ రాఘవేంద్రస్వామి విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ లావణ్య కోరారు.

వసంతపురి సబ్‌స్టేషన్ పరిధిలో..

11 కేవీ బీజేఆర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బీజేఆర్‌నగర్, సత్తిరెడ్డినగర్, పీవీఎస్ కాలనీ, సత్యరాఘవేంద్రకాలనీ, వేంకటేశ్వరనగర్ పార్ట్ ప్రాంతాల్లో, 11కేవీ గీతాభవానీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వేంకటేశ్వరనగర్ పార్ట్, దుర్గానగర్, పటేల్‌నగర్, ఎస్పీనగర్, హైదర్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గోపాల్ తెలిపారు.

బోడుప్పల్: దేవేందర్‌నగర్ ఫీడర్ పరిధిలో నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దేవేందర్‌నగర్, గౌతమీనగర్, అంబేడ్కర్‌నగర్, రాజీవ్‌నగర్, జ్యోతినగర్, గణేష్‌నగర్, వీరారెడ్డికాలనీ, ఇందిరానగర్, అన్నపూర్ణ కాలనీ, కమలానగర్, కాకతీయ కళానగర్, సీసీఎంబీకాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.